రిపోర్టర్లు కావలెను

ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు

9908862557



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ప్రకాశం



జిల్లా వార్తలు

బుధవారం | 25-3-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 625 పేజీలు: 2 వెల: రూ.7




# పొగాకు రైతుల్లో.. టెన్షన్.. టెన్షన్!

✳ గిట్టుబాటు ధర కోసం ఎదురుచూపు ✳ నేటి నుంచి ఆంధ్రాలో పొగాకు కొనుగోళ్లు ✳ తొలుత కందుకూరు 1, పొదిలిలో ప్రారంభం ✳ భారీగా పెరిగిన ఖర్చులు ✳ కర్ణాటకలో మందకొడిగా కొనుగోళ్లు ✳ ప్రతికూలంగా కర్ణాటక మార్కెట్ ✳ పెరిగిన నాణ్యత దిగుబడి ✳ అనుమతి కన్నా మరో 50 శాతం పెరుగుదల ✳ సరాసరి ధర 270 నుండి 300 ఇస్తేనే గిట్టుబాటు అంటున్న రైతులు ✳ ఒకవైపు జీఎస్టీ మరోవైపు ఇతర దేశాల్లో పెరిగిన సాగు ✳ బూచిగా చూపిస్తున్న కొనుగోలుదారులు ✳ సాగు రైతుల్లో ఆందోళన



**కందుకూరు, మార్చి 24 (జాతీయ వార్త):** ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని పాలకులను, అధికారులను రైతులు వేడుకుంటున్నారు. పొగాకు వినియోగం తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం పొగాకు ఉత్పత్తులపై భారీగా జీఎస్టీ పెంచింది. ప్రస్తుత సీజన్ (2025--26) పొగాకు కొనుగోళ్లు బుధవారం నుంచి మొదలవుతున్నాయి. తొలిదశ ఒంగోలు కేంద్రంగా ఉన్న దక్షిణాది రీజియన్ పరిధిలోని కందుకూరు-1, పొదిలి కేంద్రాల్లో వేలం ప్రారంభిస్తున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లను బోర్డు అధికారులు పూర్తి చేశారు. మిగిలిన వేలం కేంద్రాల్లో ఏప్రిల్ 9 నుంచి ప్రారంభించనున్నారు. ప్రస్తుత సీజన్ పంట కొనుగోళ్లపై రైతుల్లో ఇప్పటి నుంచే ఆందోళన కనిపిస్తోంది. ముఖ్యంగా ధరలపై ఆందోళన చెందుతున్నారు. ముందుగా కర్ణాటకలో కొనుగోళ్లను ఇక్కడ రైతులు పరిశీలిస్తుంటారు అయితే కర్ణాటకలో కొనుగోలు ప్రతికూలంగా నడవడం కలవర పడుతున్నారు. 147 మిలియన్ కిలోల పంట ఉత్పత్తి రాష్ట్రంలోని రెండు రీజియన్లలో ఈ సీజన్లో సుమారు 88.88 మిలియన్ కిలోల పంట ఉత్పత్తికి బోర్డు అనుమతిచ్చింది. ఇంచుమించు 147 మిలియన్ కిలోలకుపైన ఉత్పత్తి అయినట్లు అంచనా. అంటే అనుమతిచ్చిన పరిమాణం కన్నా దాదాపు 50 శాతం పెరిగింది. గతంతో పోల్చుకుంటే ఈసారి నాణ్యమైన పంట దిగుబడి ఎక్కువగా ఉంది. అయినప్పటికీ ధరలపై రైతుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. సాధారణంగా ఇక్కడికన్నా ధరలు ఎక్కువగా లభించే కర్ణాటక మార్కెట్ ఒడిదొడుకులు ఎదుర్కొంటోంది. అక్కడ ఉత్పత్తి పరిమాణం తగ్గినప్పటికీ ధరలు ఆశించిన స్థాయిలో లభించడం లేదు. కొనుగోళ్లు సజావుగా సాగడం లేదు. ఈ పరిస్థితులకు జీఎస్టీ పెంపు నుంచి వ్యాపారులకు ఉపశమనం లభించకపోవడమే కారణంగా భావిస్తున్నారు. ఆప్రభావం ఇక్కడి మార్కెట్పై ఇంకా అధికంగా పడే అవకాశం ఉండటంతో ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది ప్రారంభ ధర కిలో రూ.280 ఇచ్చిన వ్యాపారులు ఒక దశలో గరిష్ఠ ధరను రూ.370 వరకూ తీసుకెళ్లారు. ఆ తర్వాత తగ్గించారు. మొత్తం మీద కొనుగోళ్లు ముగిసే నాటికి సగటు ధర కిలోకు రూ.223.14 లభించింది. అంతకు ముందు ఏడాది (2023-24) తో పోల్చితే సగటు ధర గత సీజన్లో సుమారు కిలోకు రూ.42 వరకు తగ్గింది. సాధారణంగా కర్ణాటకలో ఇచ్చిన ప్రారంభ ధర కిలో రూ.320తో ఇక్కడ కూడా వేలం ప్రారంభించాలి. అలాంటి పరిస్థితి లేదని గత ఏడాది మాదిరిగానే ప్రారంభ ధర కిలో రూ.280కి మించే అవకాశం లేదని తెలుస్తోంది. ఆ ధరను కూడా ప్రారంభంలో ఇచ్చినా తరువాత తగ్గిపోతాయన్న సంకేతాలు వ్యాపార వర్గాలు, ఇటు బోర్డు అధికారుల నుంచి వస్తున్నదని రైతులు అంటున్నారు. అదే జరిగితే సగటు ధరలు తగ్గి రైతులు నష్టపోయే ప్రమాదం కనిపిస్తున్నది. ఈ ఏడాది రైతులకు పంట ఉత్పత్తి ఖర్చులు భారీగా పెరిగాయి. గతం కన్నా పొగాకు బ్యారన్ అద్దెలు, కూలీల ఖర్చు, కట్టెలు, గ్రేడింగ్, ఇతర ఖర్చులు పెరిగాయి.. సరాసరి కిలోకు రూ.300 ధర లభిస్తేనే ఖర్చులు చేతికివస్తాయని రైతులు పేర్కొంటున్నారు.








జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక



## ప్రకాశం

ఎన్నికల హామీని నెరవేర్చకపోతే

# భూ పోరాటానికి సిద్ధం

* ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య
* కందుకూరులో ర్యాలీ

**కందుకూరు, మార్చి 24 (జాతీయ వార్త):** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో అర్హులైన లబ్ధిదారులను మమేకం చేసి భూ పోరాటానికి సిద్ధపడతామని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నిరుపేదలకు పట్టణాలలో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలను కేటాయించి గృహ నిర్మాణాలకు ఐదు లక్షల రూపాయలను మంజూరు చేస్తానని ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లను ఇవ్వాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా సిపిఐ ఆధ్వర్యంలో పట్టణంలోని సిపిఐ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు లబ్ధిదారులతో మంగళవారం ర్యాలీ నిర్వహించి అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో నిరుపేదలకు ఇచ్చిన ఒక సెంటు భూమి ఎలా సరిపోతుందని ప్రశ్నించిన కూటమి ప్రభుత్వం నాయకులు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ లు మేము అధికారంలోకి వస్తే నిరుపేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు కేటాయించి అందులో గృహ నిర్మాణాలకు ఐదు లక్షల రూపాయలను ఇస్తామని నమ్మబలికి గెలిచిన అనంతరం ఆ దిశగా పని చేయకుండా కాలయాపన చేయటం సరైన పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో నిరుపేదలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా పాటించాలని లేనిపక్షంలో లబ్ధిదారులతో కార్యాచరణ రూపొందించుకొని సిపిఐ తరుపున భూ పోరాటానికైనా సిద్ధపడతామని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ఒక్కటి కి రాష్ట్ర ప్రభుత్వం తెలుపకుండా ప్రజల సంక్షేమాన్ని సైతం దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన సూచించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి భూసి సురేష్ బాబు మాట్లాడుతూ నిరుపేదలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారులకు పింఛన్లను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు యర్రంశెట్టి ఆనందమోహన్, కే మురళి, నత్తా రామారావు, నీలిశెట్టి నరసయ్య, బొజ్జ చంద్రమోహన్, చేవూరి దుర్గాప్రసాద్, నాయకులు ఉప్పుటూరి మాధవరావు, బొల్లోజుల బాల బ్రహ్మాచారి, కోటేశ్వరరావు, లింగాబత్తిన మాధురి, స్కంద పూరి పెయింట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు జమ్మలమడుగు రవి, కంకణాల చిన బ్రహ్మయ్య, సింగయ్య, మిట్టనోసల సుభాన్, పొంతగాని మాధవ, తన్నీరు రాజు తదితరులు పాల్గొన్నారు.






## సీతారాముల కళ్యాణానికి తరలిరండి

**ఉలవపాడు, మార్చి 24 (జాతీయ వార్త):** శ్రీరామనవమి సందర్భంగా సీతాసమేత కోదండ రామస్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరుకావాలని మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డిని పెద్ద పట్టపు పాలెం గ్రామ పెద్దలు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఆహ్వానపత్రిక అందజేసిన వారిలో పెద్ద పట్టపు పాలెం గ్రామస్థులు ఆవుల చిన్న గోవిందుకాపు, ఆవుల జయరాం, ఆవుల సోమయ్య, వాయుల రమణయ్య,ఆ వుల రాంబాబు, కోడూరి వెంకటేశ్వర్లు, ఆవుల వెంకటేశ్వర్లు, గ్రామస్తులు ఉన్నారు.

## సేంద్రీయ సాగుపై అవగాహన



**ఉలవపాడు, మార్చి 24 (జాతీయ వార్త):** భీమవరం గ్రామంలో ఆత్మ వారి సౌజన్యంతో వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో సమగ్ర పంటల యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది. సేంద్రీయ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం గురించి వివరించారు. అధిక మోతాదు లో రసాయన ఎరువుల వినియోగం వలన వాతావరణం, నీరు, ఆహార ఉత్పత్తులు విష తుల్యం అయి ఆరోగ్యం మీద ప్రభావం చూపిస్తాయని, పచ్చిరొట్ట ఎరువులు సాగుచేయాలని, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని సింగరాయకొండ ఏడీఏ నిర్మలకుమారి వివరించారు. అలాగే కేవీకే శాస్త్రవేత్త వెంకటేష్ మాట్లాడుతూ పంటలలో పురుగు మందుల వినియోగం తగ్గించి వేపనూనె వాడలాలని, రసం పీల్చు పురుగుల ఉధృతి తగ్గించుటకు ఫిరమోన్ ట్రాప్స్, జిగురు అట్టలు వాడాలని తెలియజేసారు. మండల వ్యవసాయ అధికారి డి. విజయకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ విశాల్, ఆత్మ దీవీ షర్ఫుద్దీన్, పంచాయతీ సెక్రటరీ అంజయ్య, వీఏఏ సురేష్, వీహెచ్ఏ వెంకట్రావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆధునిక సాగుపై విజ్ఞాన యాత్ర




**గుడ్లూరు, మార్చి 24 (జాతీయ వార్త):** పోట్లూరు రైతు సేవా కేంద్రశీ పరిధిలోని పాజర్ల గ్రామంలో ఆత్మ ప్రకాశం సౌజన్యంతో రైతులతో విజ్ఞాన యాత్ర కార్యక్రమం నిర్వహించారు. రైతులకు ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే కషాయాల తయారీపై మండల వ్యవసాయ అధికారి గుడ్లూరు బి. రవికుమార్ వివరించారు. ప్రతి ఒక్క రైతు ప్రకృతి వ్యవసాయ చేసుకోవడం ద్వారా నాణ్యమైన దిగుమతి వస్తుందన్నారు. రైతులు తమకున్న పొలంలో 20 సెంట్లు నుంచి 30 సెంట్ల స్థలములో ఆకుకూరలు, కూరగాయలు పండించుకోవాలన్నారు. ఏటీఎం పద్ధతిలో క్యారెట్, బీట్రూట్, ముల్లంగి, తోటకూర, చిర్రికూర, చుక్క కూర, మెంతి కూర, గోంగూర, బీర, కాకర, సొర, మునగ, మొక్క జొన్న, బీన్స్, దొండ, కీరదోస వంటి తదితర ఆకుకూరలు, కూరగాయలను వేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మ ఏటీఎం టి.వీరాంజనేయ, కేశవ, ఎఫ్ఎంటీ రేవతి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మాలకొండయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ పరామర్శ



**కందుకూరు, మార్చి 24 (జాతీయ వార్త):** కందుకూరు ప్రాంతప్రజలకు సుదీర్ఘ కాలం వైద్య సేవలు అందించిన డాక్టర్ దన్యాసి మాలకొండయ్య ఇటీవల మృతి చెందారు. మంగళవారం ఎమ్మెల్సీ తూమాటి మాధవ రావు.. మాల కొండయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## భగత్ సింగ్ ఆశయ సాధనకు నడుం బిగించాలి

**గుడ్లూరు, మార్చి 24 (జాతీయ వార్త):** దేశం కోసం ప్రాణత్యాగం చేసిన, కామ్రేడ్ సాహిద్ భగత్ సింగ్ 97వ వర్ధంతిని గుడ్లూరులో సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మండల కార్యదర్శి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ వాళ్ళని తరిమికొట్టడం కోసం, భగత్ సింగ్ , సుఖ దేవ్, రాజగురు, చిన్నప్రాయములోనే తృణప్రాయంగా ప్రాణాలను వదిలివేసారన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం దేశ ప్రజల ప్రయోజనాల కన్నా, బ్రిటిష్ ప్రయోజనాల్ని మిన్నగా ఎంచుకుంటూ ఈ దేశ ప్రజలను బానిసత్వంలోకి నెట్టి వేయడాన్ని సహించలేని భగత్ సింగ్ వారి అనుచరులు, ప్రజలకు వ్యతిరేకంగా పార్లమెంట్లో తీర్మానాలు చేస్తూ ఉంటే ఇది సహించలేని వారు పార్లమెంట్ పై బాంబులు విసిరి నిరసన వ్యక్తం చేశారన్నారు. నేటి యువత భగత్ సింగ్ ఏ ఆశయ సాధన కోసం అయితే కృషి చేశారో దాని కోసం పట్టుదలతో ముందుకుసాగాలన్నారు. గంజాయి డ్రగ్స్ ను నిషేధించాలని, గంజాయి మాఫియా ముఠాలను ఏరి పారేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖా కార్యదర్శులు, కొట్టే వెంకయ్య, గుత్తి మల్లికార్జున, సిపిఎం సీనియర్ నాయకులు దా మా కృష్ణయ్య, ఐద్వా నాయకులు, సుంకర విజయలక్ష్మి, కే కళ్యాణి, నేలపాటి రమణమ్మసిఐటియు నాయకులు, ఎస్డి గౌస్ బాషా, ఇందిరా కోటేశ్వరి, ప్రవీణ, సామిల్ వర్కర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**టంగుటూరు, మార్చి 24 (జాతీయ వార్త):** ఒంగోలు జిల్లాలో గృహ అవసరాలకు సంబంధించి వంట గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి హెచ్చరించారు. మంగళవారం టంగుటూరు మండల కేంద్రంలోని నిర్మల ఇండెన్ గ్యాస్ ఏజెన్సీ గోడౌన్ ను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలండర్ల వివరాలను, స్టాక్ రిజిస్టర్, డైలీ సేల్స్ రిజిస్టర్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గృహావసరాలకు సంబంధించి గ్యాస్ కొరత లేదని, ఇండెంట్ ప్రకారం ఆయిల్ కంపెనీలు సరఫరా చేస్తున్నాయని తెలిపారు. సిలిండర్లను నిల్వ చేసినా, బ్లాక్ మార్కెటింగ్కు తరలించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సరఫరా చేయాలన్నారు, గ్యాస్ సరఫరాలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని ఏజెన్సీలకు సూచించారు. జాయింట్ కలెక్టర్ వెంట మండల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# నిరాశలో మామిడి రైతులు

* అధిక ఖర్చులతో రైతులు బెంబేలు * సాంకేతిక సలహాల కోసం ఎదురు చూపులు * గుడ్లూరు మండలంలో సుమారు 5వేల ఎకరాల్లో మామిడి సాగు * ప్రభుత్వ సబ్సిడీలపై ఉద్యాన రైతులకు కొరవడిన అవగాహన * వ్యాపారస్తులు, దళారీల మాయాజలంతో ధరల పతనం * మండలానికి ఒక ఉద్యాన అధికారిని నియమించాలని రైతుల డిమాండ్

**గుడ్లూరు, మార్చి 24 (జాతీయ వార్త):** ఫలాల్లో రారాజు మామిడి, కానీ ఆ మామిడి సాగు చేస్తున్న రైతులు మాత్రం తీరని కష్టాలను చవిచూస్తున్నారు. వాతావరణంలో వచ్చిన మార్పుల వలన గాలి, మంచు, తెగుళ్ల ప్రభావంతో మామిడి దిగుబడి యేటా తగ్గిపోతూనే ఉంది. అసలే పంటలు అంతంత మాత్రమే దిగుబడి వస్తుంటే, వాతావరణంలో వచ్చే మార్పులు వలన వచ్చిన పంట కాస్త కూడా నిలవడం లేనందున మామిడి రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. గత యేడు పూర్తిగా నష్టాలు చవిచూసిన మామిడి రైతులు, ఈ యేడు నిరాశతో కొట్టుమిట్టాడుతున్నారు. మండలంలో అధిక శాతం రైతులు మామిడి పంటనే జీవనాధారంగా చేసుకోవడంతో, మామిడి పంట ఇక్కడ ఎక్కువగా సాగులో ఉంది. ఇక్కడ పండే బంగినపల్లి రకం కాయలను వ్యాపారులు విక్రయాలు జరిపి దేశ, విదేశాలకు కూడా తరలిస్తుంటారు. గుడ్లూరు మండలంలో సుమారు 5వేల ఎకరాల్లో మామిడి పంట సాగు చేస్తున్నారు. ఈ సారి పూత ముందుగానే ఆశించిన మేరా వచ్చినా, పూత చాలాచోట్ల పిందె రూపం దాల్చకపోవడం, కొన్నిచోట్ల ఆరాకోరా పిందెలు మాత్రమే రావడంతో, మామిడిరైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పూతమీద జరిగే విక్రయాలు కూడా లేకపోవడం పంట సాగు తీరును తెలియజేస్తుంది. ప్రతియేటా కొన్ని మామిడితోటలు పూతమీద విక్రయించి కొంత సొమ్మును జమ చేసుకునే రైతులు, పూతమీద నమ్మకం లేక అవి పూర్తిగా నిలిచిపోవడంతో మోపెడు ఖర్చులతో మామిడి రైతులు నిరాశలో ఉన్నారు. పూత ఉన్నా, పిందెలు తక్కువగా రావడం, అవి ఆశించిన మేరా లేకపోవడం మామిడి రైతుకు నిరాశను కలిగిస్తోంది. పిందె పడేందుకు, పడిన పిందె నిలిచేందుకు అదనపు



మందులను అధిక ఖర్చులతో కొనుగోలు చేసి తమ తోటలకు పిచికారీ చేసిన ఫలితాలు అమేరా కనిపించడం లేదు. సాంకేతిక సలహాలు, సూచనలు అందించే ఉద్యానశాఖ అధికారులు కొంత నిర్లక్ష్యన్ని ప్రదర్శిస్తుండటంతో, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తోటల పెంపకం, పూత దశలో సస్యరక్షణ, అధిక దిగుబడికి యాజమాన్యం మరియు ఎగుమతులకు మార్గనిర్దేశం చేసేవారు కరువయ్యారని, అధికారులు క్షేత్రస్థాయికి రాకపోవడంతో తెగుళ్ల నివారణ, సాగు పద్ధతులపై అవగాహన లోపించి, పంట దిగుబడి సరిగాలేక నష్టాల ఊబిలోకి వెళు తుండటంతో తోటలను నరికేస్తున్న పరిస్థితులు కూడా మండలంలో అక్కడక్కడా నెలకొన్నాయి. క్షేత్రస్థాయిలోకి వచ్చి రైతులకు ఉద్యానశాఖ అధికారులు అవగాహన కల్పించకపోవడం, దుకానదారుల సలహాలతో ముందుకు తీసుకొని పిచికారీ చేయడం , అవి కొన్ని చోట్ల వికటించడం, తెగుళ్లుసోకినప్పుడు సరియైన అవగాహన ఉద్యానశాఖ నుండి కొరవడిందని రైతులు వాపోతున్నారు. చివరగా అనేక వాతావరణ పరిస్థితులు, తెగుళ్లు, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని పంట చేతికి వచ్చే సమయానికి వ్యాపారస్తులు, దళారీల సిండికేటు మాయాజాలంతో సరియైన రేట్లు ఉండక పోవడంతో ఫలరాజును పండించే రైతులు ఏటాఏటా తీవ్ర నష్టాలనే చవిస్తున్నారు. ఉన్నతాధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టి, అధికారులను క్షేత్రస్థాయికి వెళ్లేలా చేసి, అధిక దిగుబడి వచ్చేలా మామిడి రైతులకు విలువైన సలహాలను అందేలా చూసి, మంచి ధరలకు విక్రయాలు జరిగేలా చూడాలని, ప్రభుత్వం ఉద్యాన రైతులకు ఇచ్చే సబ్సిడీలపై అవగాహన కల్పించాలని మామిడిరైతులు కోరుతున్నారు. నియోజకవర్గ స్థాయిలో ఉద్యానశాఖ అధికారి ఒకరే ఉండటం కూడా ఉద్యాన రైతులకు శాపంగా మారిందని, మండలానికి ఒక ఉద్యాన అధికారిని నియమించి, ఉద్యాన రైతులకు విలువైన వారి సేవలు అందేలా చూడాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546